అత్యధిక కాలం నివసించేది.. తక్కువ ఆహారం తినేది

సకశేరుకాలు

1. అస్థిరోష్ణ/శీతల రక్త జంతువులు
- పరిసరాల ఉష్ణోగ్రత మారితే శరీర ఉష్ణోగ్రత కూడా మారుతుంది.

ఉదా : చేపలు, ఉభయచరాలు, సరీసృపాలు

2. స్థిరోష్ణ/ఉష్ణ రక్త జంతువులు
- పరిసరాల ఉష్ణోగ్రత మారినప్పటికీ దేహ ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది.

ఉదా: పక్షులు, క్షీరదాలు

3. ఉల్బ రహిత జీవులు
- పిండం చుట్టూ ఉల్బం అనే పొర ఉండదు.

ఉదా: చేపలు, ఉభయచరాలు

4. ఉల్బ జీవులు
- పిండం చుట్టూ ఉల్బం అనే పొర ఉంటుంది.

ఉదా: సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు

5. అండోత్పాదకాలు
- గుడ్లు పెట్టేవి. ఉదా: చేపలు, ఉభయచరాలు, సరీసృపాలు, పక్షులు, కొన్ని క్షీరదాలు, (ఎకిడ్నా, డక్‌బిల్డ్ ప్లాటిపస్)

6. శిశోత్పాదకాలు: పిల్లల్ని కంటాయి.

ఉదా: సొరచేప, రక్తపింజర, క్షీరదాలు
- వీటిలో వెన్నెముక ఉంటుంది.
- ఇవి 5 సమూహాలు
  1. చేపలు 2. ఉభయచరాలు
  3. సరీసృపాలు 4. పక్షులు
  5. క్షీరదాలు

చేపలు
- వీటి అధ్యయనం– ఇక్తియాలజీ
- వీటి పెంపకం– పిసికల్చర్
- చేపల స్వర్ణయుగం– డివోనియన్ యుగం
- ఇది సకశేరుకాల్లో అతిపెద్ద విభాగం
- చేపలు, రొయ్యలు, పీతల పెంపకం– ఆక్వాకల్చర్ (ఇది నీలి విప్లవానికి చెందినది)
- వీటి శరీరంపై పొలుసులు, ఈదడానికి వాజాలు (ఫిన్స్), శ్వాసక్రియకు మొప్పలు ఉంటాయి.
- కానీ డిప్నాయ్ అనే చేపల్లో ఊపిరితిత్తులు ఉంటాయి.
- క్యాట్‌ఫిష్‌లో పొలుసులు ఉండవు. ఇది హానికరం కావడంతో ప్రభుత్వం నిషేధించింది.

చేపల వలసలు

అనాడ్రోమస్ వలస: సముద్రనీటి నుంచి మంచి నీటికి రావడం

ఉదా: హిల్సా, సాల్మన్

కెటాడ్రోమస్ వలస: రోహు, కాల్‌బసు, కట్లా, మల్లి, మగర్, సింఘార, సింఘి

సముద్ర/ ఉప్పునీటి చేపలు: హిల్సా, సాల్మన్, సార్డైన్ బాంబేడక్, పాంఫ్రెట్

చేపలు ముఖ్యంగా 2 రకాలు

ఎ. మృదులాస్థి చేపలు బి. అస్థి చేపలు

ఎ. మృదులాస్థి చేపలు (కాండ్రిక్‌ఖస్)
- వీటి ఎముకలు మెత్తగా ఉంటాయి.
- వీటిలో సొర, రే, స్కేట్ చేపలను చేర్చారు.
- స్కేట్, రే ల అధ్యయనం– టార్పిడాలజి
- రింకోడాన్/ రైనోడాన్ (వేల్ షార్క్/ తిమింగలపు సొర) చేపలన్నింటిలో అతి పెద్దది
- ఇది అత్యంత ప్రమాదకర చేప.
- టార్పిడో (విద్యుత్ చేప): ఇది కరెంట్‌ను ఉత్పత్తి చేసి రక్షణ పొందుతుంది. (500 వోల్ట్స్)

బి. అస్థిర చేపలు
- ఎముకలు గట్టిగా ఉంటాయి.

ఉదా:
- పిడోసిప్రిస్–అతిచిన్న చేప
- ఎక్సోసీటస్– ఎగిరే చేప
- స్టోన్ ఫిష్ (విషపూరిత చేప)

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

- హిప్పోకాంపస్– సముద్ర గుర్రం
- మగ చేప భ్రూణకోశం కలిగి గుడ్లతిత్తిని రక్షిస్తుంది.
- Diodon : పొలుసులు ఉండవు.
- హిల్సా: ఇది బెంగాలీ ప్రజలకు ఇష్టమైన చేప. ఇది 1 కేజీ పెరగడానికి 3–4 సంవత్సరాలు పడుతుంది.
- ఇఖైనస్– Sucker Fish
- సార్డినెల్లా – దీనిలో కొలెస్టిరాల్ తక్కువ.

2. ఉభయచరాలు
- ఇవి నేల, నీటిలో రెండు రకాల ఆవాసాలతో నివసిస్తాయి.
- చతుష్పాదులు
- వీటి స్వర్ణయుగం– కార్బోనిఫెరస్
- ఉభయచరాల వైవిధ్యం ఎక్కువగా ఉన్న ప్రాంతం– పశ్చిమ కనుమలు
- వీటిలో ముఖ్యంగా 3 సమూహాలు కలవు.

ఎన్యూరా (కప్పలు)
- వీటి అధ్యయనం– బేట్రకాలజి
- వీటిలో పుర్వాంగాలు (ముందు కాళ్లు) చిన్నగా, చరమాంగాలు (వెనుక కాళ్లు) పెద్దగా ఉంటాయి.
- కప్పల అండాల సమూహాన్ని ''స్పాన్'' అని, శుక్ర కణాల సమూహాన్ని ''మిల్ట్'' అని అంటారు.
- మగ కప్పల ముందుకాళ్లపై ఆంప్లెక్సరీ మెత్తలు ఉండి ఆడ కప్పలను పట్టుకొంటాయి.
- రాకోఫోరస్– ఎగిరే కప్ప
- ఫిల్లోబేట్స్ (బ్లూడార్ట్ మండూకం– విషపూరిత కప్ప)
- రానా గోలియత్– అతిపెద్ద కప్ప
- మైక్రోహైలా– అతిచిన్న కప్ప
- హైలా: ట్రీ ఫ్రాగ్
- ఇలైటిస్ : మంత్రసాని కప్ప
- నోటోట్రీమా : మార్సుపియల్ టోడ్

యూరోడిలా (సాలమాండర్స్)
- వీటిలో పూర్వాంగాలు, చరమాంగాలు సమానంగా ఉంటాయి.
- వీటి లార్వా పేరు– ఆక్సోలోటల్
- ఇవి నియోటనీ/పీడోజెనిసిస్‌ను చూపిస్తాయి.
- ఆంఫీయూమా: అతి పొడవైన RBC గల జీవి
- టైలటో ట్రైటాన్: ఇండియన్ సాలమాండర్ (అరుణాచల్ ప్రదేశ్)

సిసీలియన్స్
- వీటికి చలనాంగాలు ఉండవు. వీటిని గుడ్డిపాములు అంటారు.

ఉదా: ఇక్థియోఫిస్, గెగనోఫిస్

3. సరీసృపాలు

స్వర్ణయుగం : మీసోజాయిక్
- ఇవి నేలపైన పాకే జీవులు.
- వీటి అధ్యయనం– హెర్పటాలజీ
- వీటిలో పాములు, బల్లులు, తొండలు, ఊసరవెల్లి, మొసలి, తాబేలు, డైనోసర్, స్ఫీనోడాన్లను చేర్చారు.

పాములు

వీటి అధ్యయనం : సర్పెంటాలజీ/ ఒఫియాలజీ
- వీటికి కాళ్లు, చెవులు ఉండవు. 10 జతల కపాల నాడులు ఉంటాయి. కానీ చర్మం, పక్కటెముకల ద్వారా శబ్దాన్ని గ్రహిస్తాయి.
- ఇవి అండోత్పాదకాలు. కానీ రక్తపింజర ఒక శిశోత్పాదకం.

పాములకు చెందిన పార్కు: గిండి నేషనల్ పార్క్ (చెన్నై)
- పాము కాటు వేసినప్పుడు 1 లేదా 2 మచ్చలు ఉంటే విష సహితంగా, అనేక మచ్చలు 'U' ఆకారంలో ఉంటే విషరహిత పాముగా గుర్తించవచ్చు.
- పాము విషాన్ని 'వెనమ్' అంటారు. దీనికి ఇచ్చే విరుగుడును 'యాంటీవెనమ్' అంటారు.

దీన్ని తయారు చేసే సంస్థలు

ఎ. హాఫ్‌కిన్స్ ఇన్‌స్టిట్యూట్ (ముంబై)

బి. సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కసౌలీ (హిమాచల్ ప్రదేశ్)

అనకొండ : అతి పొడవైన పాము. అమెజాన్ అడవుల్లో ఉంటుంది. ఇది విషరహితం
- కింగ్‌కోబ్రా (నాజా హన్నా)– దేశంలో అతి పెద్ద, అతి పొడవైన విష సహిత సర్పం. పాములను తింటుంది. గూడు కట్టుకుని గుడ్లు పెడుతుంది.

అమెరికా పైథాన్/ కొండచిలువ : అతి పెద్ద పాము

రాటిల్ స్నేక్ (క్రోటాలస్): అమెరికాలో కనిపించే ప్రత్యేక విష సర్పం. దీని విషానికి విరుగుడు లేదు.

ప్రవాళ సర్పాలు : పడగ ఉండదు. విషపూరితం.

బల్లులు

వీటి అధ్యయనం : సారాలజీ

హెమీ డాక్టైలిస్ : సాధారణ గోడ బల్లి
- వీటి కాళ్లకు అంటు మెత్తలు ఉండటం వల్ల గోడకు అతుక్కొంటాయి.
- కొమొడో డ్రాగన్: అతి పెద్ద బల్లి. ఇది ఆగ్నేయాసియా అడవుల్లో నివసిస్తుంది.
- వెరానస్ (ఉడుము): దేశంలో అతి పెద్ద బల్లి.
- హీలోడెర్మా: విషపూరిత బల్లి
- డ్రాకో: ఎగిరే బల్లి. దీనిలో ఎగరడానికి పెటాజియా తోడ్పడుతుంది.

ఊసరవెల్లి
- రంగులు మార్చే సరీసృపం
- ఇది ఒక కన్ను ముందుకు, ఒక కన్ను వెనక్కు చూసే లక్షణాన్ని ప్రదర్శిస్తుంది. దీన్నే 'మోనాక్యులార్ దృష్టి'' అంటారు

మొసలి

ప్రస్తుతం జీవించి ఉన్న సరీసృపాల్లో పెద్దది.

ఉదా: క్రోకడైల్స్ (పెద్దవి), అలిగేటర్స్, ఘారియల్స్ మొదలైనవి.
- గంగానదిలో అంతరించిపోయే దశలో ఉన్న మొసలి – గేవియాలిస్
- అలిగేటర్స్ : US చైనాలో ఎక్కువగా ఉంటాయి. (కిలోనియా సమూహం)

తాబేలు
- ఇది అత్యధిక సం.లు నివసించే జంతువు. కారణం తక్కువ తినడం. తక్కువ పని చేయడం.
- దీని పై ఫలకం– కారాఫేస్
- దీని కింది ఫలకం: ప్లాస్ట్రాన్

నోట్ : తాబేళ్లను పిలిచే తీరులో భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ జీవశాస్త్రీయంగా అన్నీ ఒకటే.

టర్టిల్స్
- సముద్రంలో, నేలపై నివసించే తాబేళ్లు. ఇదే తాబేలు సాధారణ పేరు.

ఉదా : గ్రీన్ టర్టిల్, స్టార్ టర్టిల్ (అంతరించే దశలో ఉన్న తాబేలు)

నోట్ : దక్షిణ అమెరికా నుంచి ప్రత్యుత్పత్తి/ప్రజననం కోసం ఒడిశాలోని గహిర్‌మాత బీచ్‌కు వలస వచ్చే తాబేలు– ఆలివ్ రిడ్లీ

టార్టాయిస్ : నేలపై నెమ్మదిగా కదిలే తాబేలు.

ఉదా : టెస్టుడో (అతిపెద్ద తాబేలు)

టెర్రాపిన్ : ఇవి చిన్నగా, మంచి నీటిలో ఉండే తాబేలు

ఉదా : ట్రియోనిక్స్

డైనోసర్స్ (రాక్షస బల్లులు)
- విలుప్తం చెందిన అతి పెద్ద సరీసృపాలు

అతి పెద్దది : బ్రాంటోసారస్ (శాకాహారి)
- ఇవి ప్రస్తుతం శిలాజాల రూపంలో లభ్యమవుతున్నాయి.
- పురాతన కాలంలో నివసించి ప్రస్తుతం నశించిపోయి ఎముకలు, దంతాలు, ముద్రలు, కాండం ఇతర భాగాలుగా లభించే వాటిని శిలాజాలు అంటారు.
- శిలాజాలను 'Documents of Evolution' అంటారు
- వీటి అధ్యయనం– పేలియంటాలజీ
- దీనికి భారతదేశ పితామహుడు: బీర్బల్ సహాని
- ఇతను వాగ్నర్ ప్రతిపాదించిన ఖండాల కదలిక సిద్ధాంతానికి రుజువులు ఇచ్చాడు.
- శిలాజాల వయస్సును నిర్ధారించే ప్రక్రియ– కార్బన్ డేటింగ్.

స్ఫీనోడాన్
- ఇది న్యూజిలాండ్‌లో మాత్రమే నివసించే 'సజీవ శిలాజం'. అంటే వేల కోట్ల సంవత్సరాల నుంచి ఏ మార్పునకు లోనుకాని జీవి.

పక్షులు

వీటి అధ్యయనం : ఆర్నిథాలజీ

గుడ్ల అధ్యయనం : ఉవాలజీ (OOLOGY)

గూళ్ల అధ్యయనం : నిడాలజీ

రెక్కల అధ్యయనం : టీరాలజీ

వలసల అధ్యయనం : ఫినాలజీ

భారతదేశపు పక్షిశాస్త్ర పితామహుడు: సలీం అలీ

దేశంలో అతిపెద్ద పక్షి సంరక్షణ కేంద్రం– భరత్‌పూర్/ ఘనా/కియోల్ దేవ్ (రాజస్థాన్)

పక్షి ఖండం: దక్షిణ అమెరికా
- వీటిని ''దివ్యమైన సరీసృపాలు'' అన్నది – 'హక్స్‌లే
- వీటిలో అన్నాశయం అభివృద్ధి చెందింది.
- వీటిలో టెలిస్కోపిక్ దృష్టి ఉంటుంది.
- ఎగిరే సకశేరుకాలు, ఎముకలు గాలితో నిండి ఉంటాయి.
- పూర్వాంగాలు పక్షుల్లో రెక్కలుగా మార్పు చెందుతాయి.
- ఎగరడానికి తోడ్పడే ఈకలను 'క్విల్ ఈకలు' అంటారు.
- శబ్దాన్ని ఉత్పత్తి చేసేది– శబ్దిని
- మూత్రాశయం ఉండదు. ఆడ పక్షుల్లో ఒక స్త్రీబీజ కోశమే ఉంటుంది. దంతాలు ఉండవు.
- దంతాలు కలిగిన ఏకైక శిలాజ పక్షి– ఆర్కియోప్టెరిక్స్. ఇది సరీసృపాలకు, పక్షులకు సంధాన కర్త
- పక్షులు ముఖ్యంగా రెండు రకాలు

1. ఎగరలేని పక్షులు
- ఇవి ఆస్ట్రిచ్, కివి, ఈము, పెంగ్విన్, టినామస్

ఆస్ట్రిచ్/నిప్పుకోడి
- అతి పెద్దది. పెద్ద గుడ్డు పెట్టేది. దీని గుడ్డు జీవ సామ్రాజ్యంలో అతి పెద్ద కణం కలిగి ఉంటుంది.
- వేగంగా పరిగెత్తుతుంది. ఇసుకలో తలపెట్టి శత్రువులు చూడట్లేదు అనుకునేది.
- బహుభార్యత్వాన్ని చూపుతుంది.

గమనిక :
- ఏకభార్యత్వాన్ని చూపే జంతువులు తోడేలు, పులి, పావురం, మానవుడు

కివి: ఇది న్యూజిలాండ్ దేశ జాతీయ పక్షి.
- ఇది వాసనను గ్రహించే ఏకైక పక్షి.

ఈము
- ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకొనే పక్షి.

పెంగ్విన్
- దక్షిణ ధ్రువం లేదా అంటార్కిటికాలో నివసిస్తుంది. నిలబడి గుడ్డు పెడుతుంది.

ఎగిరే పక్షులు

హమ్మింగ్ బర్డ్
- అతి చిన్నది. చిన్న గుడ్డును పెడుతుంది. క్యూబా లో నివసిస్తుంది.
- ముందుకు, వెనుకకు ఎగురుతుంది. తేనెను ఆహారంగా తీసుకుంటుంది.
- ఎగిరినప్పుడు నీడ పడనిది. వేగంగా రెక్కలు కదిల్చేది.
- అల్‌బట్రోస్, రామచిలుక, ఆర్కిటిక్ టెర్న్, గాడ్ విట్, ఉడ్‌కాక్, స్విఫ్ట్ (జపాన్, బట్టమేకతల పిట్ట, హుడ్ హుడ్, పిచ్చుక, పావురం.

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

గోల్కొండ ఆర్మీ స్కూల్‌లో...

హైదరాబాద్ గోల్కొండలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికనక కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** టీజీటీ (ఇంగ్లిష్/సోషల్ స్టడీస్), పీజీటీ (పీటీఐ)
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 30
- **వెబ్‌సైట్:** www.apsgolconda.edu.in

ఎన్ఈఎస్‌టీఎస్‌లో....

న్యూఢిల్లీలోని నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ఈఎస్‌టీఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ కమిషనర్, జేఈ, ఆఫీస్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 7
- **వెబ్‌సైట్:** https://tribal.nic.in

బామర్ లారీలో...

మినీరత్న కంపెనీ బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఆఫీసర్, జూనియర్ ఆఫీసర్ తదితరాలు
- **విభాగాలు:** ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్, సేల్స్, అకౌంట్స్ అండ్ సేల్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 7
- **వెబ్‌సైట్:** https://www.balmerlawrie. com

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఒకేసారి ఉచ్చరించడానికి వీలైన ధ్వనిని ఏమని పిలుస్తారు?

జనవరి 11 తరువాయి..

117. 'వృద్ధ కపోతం' అనేది ఏ సమాసానికి ఉదాహరణ?
1. విశేషణ పూర్వపద కర్మధారయం
2. విశేషణ ఉత్తర పద కర్మధారయం
3. ఉపమాన పూర్వపద కర్మధారయం
4. ఉపమాన ఉత్తరపద కర్మధారయం

118. 'గానా మృతం' అనేది ఏ సమాసానికి ఉదాహరణ?
1. బహువ్రీహి సమాసం
2. అవ్యయీభావ సమాసం
3. ద్విగు సమాసం
4. రూపక సమాసం

119. 'అసత్యం' పదాన్ని విడదీయండి?
1. నఞ్+సత్యం 2. ఆ+సత్యం
3. అ+సత్యం 4. సత్యము+కాదు

120. 'విద్యా పారంగతులు' అనే పదం ఏ సమాసానికి సంబంధించినది?
1. చతుర్థీ తత్పురుష
2. పంచమీ తత్పురుష
3. షష్ఠీ తత్పురుష
4. సప్తమీ తత్పురుష

121. కింది వాటిలో రెండు మాత్రల కాలంలో ఉచ్చరించే అక్షరాల జంటను గుర్తించండి.
అ. ఋ, ౠ ఆ. ఌ, ౡ
ఇ. ౠ, ౡ ఈ. ఎ, ఐ
1. అ, ఆ సరైనవి 2. ఇ సరైనది
3. అ, ఇ సరైనవి 4. ఈ సరైనది

122. కింది వాటిలో ఓష్ఠ్యాలు అని వేటిని అంటారు?
1. చ, ఛ, జ, ఝ 2. క, ఖ, గ, ఘ
3. త, థ, ద, ధ 4. ప, ఫ, బ, భ

123. కింది వానిలో ''రాజ్యాంగం'' అనే అర్థాన్నిస్తున్న పదాన్ని గుర్తించండి?
1. పథకం 2. నిష్కుల
3. సమత 4. సంవిదానం

124. ఒకేసారి ఉచ్చరించుటకు వీలైన ధ్వనిని ఏమని పిలుస్తారు?
1. వర్ణం 2. అక్షరం
3. పదం 4. వాక్యం

125. అచ్చులకు గల ఇతర పేర్లు?
1. స్వతంత్రాలు, ప్రాణులు
2. స్వతంత్రాలు, వ్యంజనాలు
3. స్వరాలు, ప్రాణములు
4. స్వరాలు, ప్రాణములు

126. ఎ, ఏ, ఒ, ఓ అనేవి?
1. హ్రస్వాచ్చులు 2. దీర్ఘాచ్చులు
3. వక్రములు 4. వక్రతములు

127. హల్లులకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1. స్వతంత్రంగా పలుకబడేవి
2. అచ్చుల సాయంతో పలుకబడేవి
3. వ్యంజనాలుగా పిలువబడేవి
4. అచ్చుచేరని హల్లు పొల్లు హల్లు అంటారు.

128. 'జ' అనే అక్షరం?
1. స్పర్శము, పరుషము
2. స్పర్శము, వర్గయుక్కు
3. స్పర్శము, సరళము
4. స్పర్శము, అనునాసికం

129. ఊష్మము, స్థిరము అయిన అక్షరాన్ని గుర్తించండి?
1. ర 2. డ
3. ప 4. శ

130. అరసున్నాకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1. కుఱుచ బొట్టు
2. అర్ధానుస్వారం
3. మంచు, కొంత
4. త్రాచు, వీడు

131. 'క' నుంచి 'మ' వరకు గల హల్లులను ఇలా పిలుస్తారు?
1. ఊష్మాలు 2. స్థిరాలు
3. అనునాసికాలు 4. అంతస్థాలు

132. కింది వానిలో ఊష్మంతో కూడిన పదం?
1. ఫలితం 2. విశేష్యం
3. యముడు 4. కారం

133. కింది వాటిని జతపరచండి.
1. ఒక హల్లుకు రెండు వేర్వేరు ఒత్తులు చేరితే అవి అ) సంయుక్తాక్షరం
2. ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తు చేరితే అవి ఆ) దీర్ఘాలు
3. ఒక హల్లుకు అదే హల్లు ఒత్తు చేరితే అది ఇ) సంశ్లేషాక్షరం
4. రెండు మాత్రల కాలంలో ఉచ్చరించబడేవి ఈ) ద్విత్వాక్షరం
1. 1–అ, 2–ఆ, 3–ఈ, 4–ఇ
2. 1–అ, 2–ఆ, 3–ఇ, 4–ఈ
3. 1–ఇ, 2–అ, 3–ఇ, 4–ఈ
4. 1–ఇ, 2–అ, 3–ఈ, 4–ఆ

134. పూర్ణానుస్వారంగా పిలువబడుతున్నది?
1. సున్నా 2. అరసున్నా
3. విసర్గ 4.అనునాసికం

135. కంఠ్యాలకు సంబంధించి జంటను గుర్తించండి?
1. అ, ఆ 2. ఇ, ఈ
3. ఉ,ఊ 4. ఋ,ౠ

136. కింది వాటిలో దంత్యోష్ఠ్యం గుర్తించండి.
1. మ 2. య
3. న 4. వ

137. దంత్యాలకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1. చ, జ 2. త, థ
3. ఉ, ఊ 4. ల, స

138. నాలుకతో గట్టిగా అంగిలిని తగులుతూ పలికేవి?
1. దంత్యాలు 2. తాలవ్యాలు
3. మూర్ధన్యాలు 4. కంఠ్యాలు

139. కంఠోష్ఠము, ద్విమాత్రాకాలానికి చెందిన అక్షరాన్ని గుర్తించండి.
1. ఏ 2. ఓ
3. ఈ 4. ఊ

140. కింది వాటిలో మహాప్రాణాక్షర పదం?
1. కష్టం 2.సుఖం
3. ఆనందం 4. కలం

141. 'కన్నమ్మ కష్టాలు' అనే జాతీయానికి అర్థం?
1. కష్టాల మీద కష్టాలు పెట్టడం
2. సుఖంలో బాధలు అనుభవించడం
3. సుఖాల మీద సుఖాలు అనుభవించడం
4. బాధలో సౌఖ్యం అనుభవించడం

142. 'పుండరీకం' 'వ్యాఘ్రం' అనే పర్యాయ పదాలు కలిగిన పదం?
1. తాబేలు 2. జింక
3. ఏనుగు 4. పులి

143. అవసరమైనప్పుడు ఉండి, అవసరం లేనప్పుడు కరిగిపోయేది ఏమిటి?
1. కళలు 2. ద్రుతం
3. ద్రుతప్రకృతికం 4. పైవన్నీ

144. 'సీతమ్మ' సంధి?
1. గుణసంధి 2. సవర్ణదీర్ఘసంధి
3. ఉత్త్వసంధి 4. అత్త్వసంధి

145. ''సుధ'' అనే పదానికి గల అర్థం గుర్తించండి?
1. సున్నం 2. అమృతం
3. పాలు 4. పెరుగు

146. పురుష, సరళాలు కాకుండా మిగిలిన హల్లులు?
1. స్పర్శాలు 2. స్థిరాలు
3. పరుషాలు 4. అనునాసికాలు

147. ఒక పనిని చేయవద్దనే అర్థాన్ని సూచించే వాక్యం?
1. నిషేధార్థక వాక్యం
2. సామర్థ్యార్థక వాక్యం
3. అనుమత్యర్థక వాక్యం
4. ప్రార్థనార్థక వాక్యం

148. 'నవయుగ కవి చక్రవర్తి' అనే బిరుదు ఎవరికి కలదు?
1. పోతన 2. గుఱ్ఱం జాషువా
3. రాయప్రోలు 4. విశ్వనాథ

149. ''చ'' వర్ణ అనునాసికాన్ని గుర్తించండి?
1. ఙ 2. ఞ
3. ఐ 4. న

150. కింది వాటిలో మహాప్రాణాలకు సంబంధించి సరికానది?
1. ఠ 2. థ
3. ఖ 4.ఙ

151. 'ప' వర్గములోని సరళాన్ని గుర్తించండి?
1. గ 2. జ
3. డ 4. బ

152. అంతస్థములు వీటి మధ్య ఉండును?
1. పరుషములు – వర్గ యుక్కులు
2. సరళములు – వర్గయుక్కులు
3. స్పర్శములు – ఉష్మములు
4. స్థిరాలు – ఊష్మములు

153. రెండు మాత్రల కాలంలో పలుకబడునవి గుర్తించండి?
1. అ, ఇ, ఉ, ఋ
2. ఆ, ఈ, ఊ, ౠ
3. ఎ, ఏ, ఐ, ఔ
4. ఊ, ౠ, ఏ, ఓ

గ్రూప్ -డి ప్రత్యేకం
తెలుగు

154. కింది వాటిలో నాదములు గుర్తించండి?
1. క, చ, ట, త, ప 2. గ, జ, డ, ద, బ
3. ఙ, ఞ, ఐ, న, మ 4. శ, ష, స, హ

155. కింది వాటిలో వర్గయుక్కుతో కూడిన పదాన్ని గుర్తించండి?
1. కలము 2. కంఠం
3. అమల 4. విమల

156. 'జైలు' కథల సంపుటి ఎవరి రచన?
1. దాశరథి రంగాచార్య
2. కాశీపట్నం రామారావు
3. పోట్లపల్లి రామారావు
4. రావి శాస్త్రి

157. స్పర్శము, స్థిరము, అనునాసికమైన అక్షరాన్ని గుర్తించండి?
1. క 2. గ
3. బ 4. మ

158. ''ఘనసారం'' అనే పదానికి గల అర్థం?
1. గంధం 2. సారవంతమైనది
3. కర్పూరం 4. బంగారం

159. ''జ్ఞానార్జనకు తెరువు అభ్యసనం'' ఈ వాక్యంలో గీత గీసిన పదానికి అర్థం?
1. పుస్తకం 2. పెన్ను
3. మార్గం 4. మలుపు

160. ''బాసాడి'' అనే పదానికి సంబంధించి సరైన అర్థం?
1. బొమ్మ 2. ఇల్లు
3. పాము 4. మాట్లాడి

సమాధానాలు

117.1	118.4	119.1	120.4
121.2	122.4	123.4	124.1
125.3	126.3	127.1	128.3
129.4	130.3	131.2	132.2
133.4	134.1	135.1	136.4
137.3	138.3	139.2	140.2
141.1	142.4	143.2	144.4
145.2	146.2	147.1	148.2
149.1	150.4	151.4	152.3
153.4	154.2	155.2	156.3
157.4	158.3	159.3	160.4

వేణుగోపాల్
ఏకేఆర్ స్టడీసర్కిల్
నిజామాబాద్

సీఎన్‌డీకి తొలిసారి అధ్యక్షత వహించిన భారత్

- నార్కోటిక్ డ్రగ్స్ కమిషన్ (సీఎన్‌డీ) 68వ సెషన్‌కు అధ్యక్షత వహించేందుకు భారతదేశం తొలిసారి ఎన్నికైందని ఆస్ట్రియాలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. ఈ సెషన్‌కి భారత్ తరపున ఐక్య రాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి శంభు ఎస్ కుమారన్ అధికారికంగా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

యుఎన్ కమిషన్ ఆన్ నార్కోటిక్ డ్రగ్స్
- ఇది 1946లో యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్ (ఈసీఓఎస్ఓసీ) తీర్మానం 9(ఐ) ద్వారా ఏర్పాటైంది.
- 1991లో యూఎన్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్ఓడీసీ) పాలక వర్గ సంస్థగా దీని అధికార పరిధిని విస్తరించారు.
- **ప్రధాన కార్యాలయం:** వియన్నా (ఆస్ట్రియా)
- **ప్రధాన లక్ష్యం:** అంతర్జాతీయ ఔషధ నియంత్రణ ఒప్పందాలు ఎలా అమలవుతున్నాయో పర్యవేక్షించడం.
- **సమతుల్య విధానాలను ప్రోత్సహించడం:** అక్రమ మాదకద్రవ్యాల ఉత్పత్తి, అక్రమ రవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అడ్డుకోవడం.
- **సాక్ష్యం ఆధారిత వ్యూహాలకు మద్దతు ఇవ్వడం:** వైద్య, శాస్త్రీయ ప్రయోజనాల కోసం నియంత్రిత పదార్థాలకు లభ్యతను పెంచడం.
- **సభ్యదేశాలు:** సమాన భౌగోళిక ప్రాతిని ధ్యాన్ని నిర్ధారిస్తూ ఈసీఓఎస్ఓసీ ద్వారా నాలుగేళ్ల కాలానికి ఎన్నికైన 53 దేశాలు దీనిలో సభ్యదేశాలుగా ఉంటాయి.
- **విధులు :** ఒప్పంద ఆధారిత బాధ్యతలను నిర్వర్తిస్తుంది, నిర్ణయాలు, తీర్మానాల ద్వారా ప్రపంచ ఔషధ నియంత్రణ యంత్రాంగాల పనితీరును బలోపేతం చేస్తుంది.
- యూఎన్ కమిషన్ ఆన్ నార్కోటిక్ డ్రగ్స్ (UNODC) బడ్జెట్‌ను పర్యవేక్షిస్తుంది, వార్షికంగా సమావేశాలను నిర్వహిస్తుంది, సభ్యదేశాల మధ్య జరిగే విధానాలను సమీక్షించి, సహకారాన్ని సులభతరం చేసేందుకు మధ్యవర్తిత్వం వహిస్తుంది.